హూం తెప్పలాంటి ఎయిర్-కండిషన్డ్ కారు బాక్ సీటులో ఎయిర్-పిల్లో కానుకుని బయటికి చూస్తున్న ఓ బాల్మీరావుగారికి ఆ ఎండ గత రాత్రి తనతోపాటు ఓ సినీసుందరి కళ్ళలో ఎర్ర జీరలాగ, ఆ రోడ్డు మీద కరిగి ప్రవహిస్తున్న తారు కోరలు పీకేసిన సినిమా వల్లభ్రాచు లాంటి ఆమె జడలోని పాయలాగ కనిపిస్తున్నాయి. అదే ఎండ క్రింద, అదే రోడ్డు మీద ఎలాంటి అనుభూతులూ లేకుండా నడుస్తున్న ఓ బాబూరావు ఆ కారు కింద పడి చచ్చే అదృష్టాన్ని క్షణకాలంలో తన అనవసరమైన జాగ్రత్తవల్ల పోగొట్టుకున్నాడు. మరి భగవంతుడు దయామయుడు కదా! ఇప్పుడా ఏక్సిడెంటు జరిగితే ఎక్కువ కష్టపడేది నిశ్చయంగా బాల్మీరావుగారేనని ఆ ఊళ్ళో ఎవరి నడిగినా చెబుతారు. పోలీసులు, కోర్టు మాట అటుంచి, ఆ ఎండలో ఆ రోడ్డు మీద ఆయన కనీసం కొంచెం సేపయినా నిలబడి ఉండడమనేది ఊహించరాని విషయం, ఆయన కళ్ళలో సూర్యుణ్ణి, చంద్రుణ్ణి చూసే ప్రజానీకానికి.

ప్రస్తుతానికి బాల్మీరావుగారిని వారి ఊహాపథంలో ముందుకు పంపేసి, బాబూరావుని గమనిద్దాం. ఊహూ వద్దంటారా? వద్దు, పాఠక మహాశయులారా. మీరు ధన పిశాచి కోరల్లోకి పోతున్నారు. నా మాట వినండి. ఈ నవ నవ సమాజ నిర్మాణ యుగంలో హీరోలు బాబూరావులే; బాల్మీరావులు కారు. కావాలంటే బాల్మీరావుగారినే అడగండి. ఆయన గత ఎలెక్షన్లప్పుడు ఆ మాటే అన్నారు. ఆయనకి రెండు నాలుకలు లేవని, వచ్చే ఎలెక్షన్‌కి కూడా ఆ మాటే అంటారని వారి అభిజ్ఞ వర్గాలవారు ధ్రువీకరించిన వార్త.

దాటిపోయిన కారుని గమనించిన బాబూరావుకి కాళ్ళ కింద తారు కరిగిపోయి, మరుగుతున్న తారు అరిపాదాలకి తగిలినట్లయింది. కాని, మన కథానాయకుడు మహోత్కృష్టమాగుణ సంపన్నుడవడంచేత కారు వ్యక్తిని మరో మారు క్షమించేశాడు. తనని ఏక్సిడెంటు చేసి చంపనందుకుకాదు; ఆ సమయంలో బాబూరావు మెదడులో, అయిదు నిమిషాల క్రితం ఇంటి గడప దాటుతూనే వదిలిన వాడి తల్లి గొణుగుడు రీసౌండు అయింది.

"నా మాటినకొర, కీనరుగా సేరిపో... మెల్లిగా నారీ ఎక్కేసినావంటే..." అది దాని సణుగుడుకి పూర్తి తాత్పర్యం.

బాబూరావు నాన్న అలాగే లారీ డ్రైవరయ్యాడు.

"వాడు ఆన్ డ్యూటీలో తప్ప తాగేసి, నారీవరకంలో పెట్టేసి, స్టీరింగు గుండెల్లో గుచ్చుకుని చచ్చే"డని ఆ లారీకి, ఇంకా చాలా చాలా వాటికి ప్రొప్రయిటర్ పల్లిక్కున అన్నాడు.

"కాదు, దొంగ బియ్యం రవాణా లాభాల కమిషన్ విషయంలో పార పొచ్చా లొచ్చి, ఆ కోపంతో నారీ మసి చేసేద్దామని ప్లానేశాడని, కాని, అది మాయ ఆణ్ణే తినేసిం"దని కూడా ... పెద్ద మిత్రుల కిచ్చిన మందు పార్టీలోను అతనే అన్నాడు. ఆ వ్యక్తి, ఇప్పుడు కారులో సాగిపోయిన వ్యక్తి ఎవరో కాదు, ఒకరే. అంత జరిగి చాలా ఏళ్ళయినా, బాబూరావు తల్లికి లారీ డ్రైవరు ఉద్యోగంలో ఉండే దర్జా మీద మోజు పోలేదు. అందుకే కొడుకుని సాధిస్తూ ఉంటుంది లారీ డ్రైవరు అయిపొమ్మని, దానికి మొదటి మెట్టుగా క్లీనరుగా మాజీ యజమాని దగ్గరే చేరమనీను.


"ఏటే నారీ, నారీ అని సస్తన్నావు. ఆ నారీ కడిగి, కడిగి నా సేతు అరిగిపోయి, ఇరిగిపోవాలి కాని, ఒరిగే దేటుందే? ఒల్లకో. ఏకేటి తెల్పు" అని తల్లి సణుగుడు కట్టించెయ్యడం బాబూరావు నిత్యకృత్యాల్లో ఒకటి. క్లీనరు ఉద్యోగం బాబూరావు ప్రిఫర్ చెయ్యకపోవడానికి కారణం తండ్రి చావో, లేకపోతే అతను ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం మీది అభిమానమో మనం ఖచ్చితంగా తేల్చి చెప్పలేం.

నడుస్తూ తలెత్తి చూసిన బాబూరావుకి కొంతదూరంలో సినిమా హాలు కనపడింది. అది సినిమా కళామతల్లికి కట్టిన ఆధునిక దేవాలయంలా దర్జాగా, ఎత్తుగా, హుందాగా ఉంది. ఆ ఖరీదైన హాలులో ఖరీదైన పిక్చర్లు ఆడుతూ ఉంటాయి. అవి చూడ్డానికి, అలాంటి హాలు కట్టించగలవాళ్ళు, అలాంటి సినిమాలు తియ్యగలిగే వాళ్ళతోపాటు ఆ హాలులో కుర్చీ పాటి విలువ చెయ్యని వాళ్ళు కూడా వస్తుంటారు. రచయిత నిజ సమాజ వాతావరణాన్ని చిత్రీకరించాలి కాబట్టి (అదే అక్షరాల్లో) ఇరు వర్గాలలోను ఆనందాన్ని ఇంకొంచెం కొనుక్కుందా మనుకునే వాళ్ళు, బాధల్ని కాస్సేపు మరిచిపోదా మనుకునే వాళ్ళు ఉంటారని చెప్పక తప్పదు.


బాబూరావు దృష్టిలో వర్గ భేదానికి తావులేదు, అతని బిజినెస్‌కి సంబంధించినంతవరకు. కనక ఆ రెండు వర్గాల వాళ్ళు అతని కిష్టమర్సే. బాబూరావు చాలామందికి గీరగా కనపడినా, వాళ్ళతోటి గౌరవంగా మాట్లాడతాడు. అతను తొడుక్కున్న గాడీ బట్టలు రంగు ఫేడ్ అయిపోయినా, అతని మొహం మీద నవ్వు అప్పుడే ఉతికి, ఇస్త్రీచేసిన బట్టలా మెరిసిపోతూ ఉంటుంది. వాడు తన నెవరూ బాబూరావుగారని పిలవాలని పగటి కలలో కూడా అనుకోడు. కాని, బాబులుగాడని పిలిస్తే ఆ పిలిచిన వాడి పళ్ళు రాలగొట్టి, అవి వాడి జేబులోనే పెట్టేసి పంపించేసే పౌరుషం మనసు కోసం, ... రావుకి.

గుళ్ళో కెళ్ళిన ప్రతి వాడు దేవుణ్ణి చూడ్డానికి వెళతాడని గారంటీ లేదు. చెప్పులు కొట్టెయ్యడాని కెళ్ళచ్చు; కొబ్బరి కాయ ముక్కలు ప్రసాదం దొరుకుతుందని వెళ్ళచ్చు. అలాగే సినిమాహాలు ఆవరణలో అడుగు పెట్టిన ప్రతివాడు సినిమా హాలులోకి వెళ్ళకపోవచ్చు. స్టిల్స్ చూడ్డానికి, వచ్చే 'కలర్స్'ని చూడ్డానికి, రష్‌లో జేబులు కొట్టడానికి కూడా వెళ్ళచ్చు. ఎటొచ్చీ ఆ పనుల నిమిత్తమే బాబూరావు ఆ హాలు ఆవరణలో తిరగాడ్డం ఎవరూ చూడలేదు. ఆ హాలులో కొత్త పిక్చరు రిలీజయిన వారం, పది రోజుల వరకు బాబూరావు బిజీగా ఉంటాడు. ... పాన్ కమ్ టీ షాపులో వాడి పద్దు ...గానికి దిగుతుంది. నాడా రోజుల్లో బీడీలు మానేసి సిగరెట్లు కాలుస్తాడు. బాగా కిడితే శిష్యులకి బీడీలు కూడా ఆఫర్ చేస్తాడు. వాడికా హాలు మానేజరుతో ఉన్న పరిచయానికి గేటుకీపరు ఉద్యోగం సంపాదించగలడు. కాని, దొమ్మిలో పడి ఒళ్ళు విరగ్గొట్టుకొని టిక్కెట్లు తెచ్చి 'బ్లాకు'లో అమ్మడంలో హీరోయిజమ్ ఫీలయ్యాడు వాడు మొదట్లో. నిజానికి ప్రతి 'ఇజా'నికి వర్సాన్స్, మైనెస్ ఉంటాయి కదా! కొన్నాళ్ళలో ఒక్క మాటలో చెప్పాలంటే ఆ హాలు దగ్గర బ్లాకులో టిక్కెట్లమ్మే వాళ్ళకి వాడు గురువయ్యాడు తన స్వశక్తితో, చాతుర్యంతో. 'బాస్' అని తన శిష్యులు పిలిచినప్పుడు వాడికి గర్వంగా ఉంటుంది. అలాంటప్పుడే లారీ క్లీనరుగా చేరిపొమ్మని గొణిగే వాళ్ళ అమ్మ మీద చికాకు మనసులో మెదులుతుంది. బాబు బతికి ఉన్న రోజుల్లో బలాదూరుగా తిరుగుతున్నప్పుడు ప్రాకెట్లాడ్డానికి డబ్బులకోసం బ్లాక్ మార్కెట్లో టిక్కెట్లమ్మడం ప్రారంభించిన వాడు, ఇప్పుడు అదే తన ఫుల్ టైమ్ ఆక్యుపేషన్‌గా చేసుకున్నాడు. ఆ హాలు బేబీకి గురువు కాబట్టి మిగతా హాళ్లలో పిక్చరు రిలీజయిన నాలు గయిదు రోజుల తరవాత టిక్కెట్లమ్మే పలుకుబడి సంపాదించాడు. ఈ విషయాలన్నీ బాబూరావు డబ్బు విలువని చిన్నప్పుడే గ్రహించడం, బాగుపడాలనే ఆతనిలోని తపన (తన కున్న అవకాశాలతో, తన కున్న పరిధిలో) కి తార్కాణాలు.

"పెళ్లి సేసుకోరా" అని పోరేసేరు ముసిల్ది, దాని తమ్ముడూ బాబూరావుని కొన్నాళ్ళు.



# బాబూరావ్ ది బ్లాక్ మార్కెటీర్




— విజయా రఘురామ్

"ఏటి పెయ్యడం" అని అడిగాడు బాబూరావు. ఏమిటి చెయ్యాలో తెలి..క కాదు, దూరం ఆలోచించి.

వాడి విప్పాకారం చూసి మండిపో తున్న మామతో అన్నాడు గదా! "ఏట్నేదు. దాన్ని కూడా తీసుకెళ్ళి ఆడాళ్లేవు బ్లేకు టిక్కెట్లమ్మిం చెయ్యాలం. కాని, అంత డెవలప్‌మెంటు ఇంకా వేదే మార్కట్లో."

ఆ మాటలకి పూర్తిగా టెక్కి పోయిన వాడి మామ "ఏట్రో, బ్లాకెదవా, నువ్వేటి అలా టిక్కెట్లమ్మేసి, హాలు కట్టేదిద్దా మనుకుంటున్నా వేటి? అయినా అదేం పనిరా, ఎదవన్నరెదవా. ముసిల్దాని మాటిని కీవరుగా పేరిపో. కాదూ కూడదంటే వాతోటే తాపీ పనికొచ్చి" అన్నాడు (సృష్టిలో మామలు, ముఖ్యంగా మేనమామలు శ్రేయోభి లాషులు కదా! కాని, ఎందుచేతనో ఆ సత్యాన్ని బాబూరావు గ్రహించలేదు). గంగులు బీడీలు అరువివ్వనన్నా బాబూ రావుకి అంత కోపం వచ్చి ఉండేది కాదు. "ఏటి, నేను బ్లాకెదవనా? వాది పని కాదా? ధనిర్యం, నదృష్టం కలిసొత్తే ఇవాల్టి ఫకీరు రేపు మినిష్టరీ అయి పోతాడు, మామా! అయినా నే నేటి బుర్రలు కొడతన్నానా? జేబీలు కొడతన్నానా? ఎవరు పెయ్యడం లేదు బ్లాకుమార్కెటు" అంటూ పేట్రేగి పోయాడు.

వాడి విశ్వరూపం చూసిన మామ ఆవేళే వాడి బాగోగులకి తాపీ తీసుకొని సమాధి కట్టేశాడు.

ఆఖరి మాటగా, బెదిరింపుగా "కొట్లో ఎట్టేగలంరోరే ఎర్రటోపీలు" అన్నాడు మామ.

"మాపినాంలే? ఏటి నా వొక్కణ్ణే తినేస్తున్నా నేటి నాబం? మానేజరు బాబు, బుకింగుకార్కు బాబు, అవ్ డ్యూటీ కాకీబాబులు అందరం తింటున్నాం. అయినా నానేం టిక్కెట్లు నా దగ్గర కొనమని కాళ్లట్టుకొన్నానా? పిల్చట్టుకున్నానా? షోకులు సేసుకుని లేటుగా వచ్చే బాబులు వి(స్రీ)వ వల కుండా మొదటి రోజే ఆట సూద్దా మనుకుంటే ఆళ్లే నా కాళ్ల దగ్గర కొస్తున్నారు. అందులో నా తప్పేటి?" ఇదీ బాబూరావు సమాధానం.

వాడి తార్కిక జ్ఞానానికి, వృత్తి మీద అభిమానానికి నిదర్శనం. హాలుకి దగ్గరవుతున్న బాబూరావు ఆ నెలలో జరిగిన తన బిజినెస్ లాభ నష్టాల గురించి ఆలోచిస్తూ మెల్లిగా నడు స్తున్నాడు. 'ఏటో ఈమధ్యన్నీ పౌరాణి కాలే. ఆయన కేటి ఆ కిష్టమూర్తికి పదారేల మంది పైబిలుకు పెళ్లాలు. మాట పదారు సిన్మాలైనా తియ్యొచ్చు. కాని, జనం చూడద్దూ. ఘోరాతి ఘోర ప్రజ. అన్నీ నాలుగు నాలుగు పదారాట లతో ఖాళీ. ఆ తరవాత పెట్టడమే 'పెళ్లి రోజుల పండగకి' అనుకుంటూ బాబూరావు గత వారం రిలీజయి వచ్చి రెండు రోజుల్లో డల్ అయిపోయిన సినిమా గురించి, అందువల్ల తన కొచ్చిన నష్టం గురించి లోలోపలే వాపోతున్నాడు.

"ఏటో ఆ 'వస్తావా చస్తావా' పిక్చరింకా వదల్లా. అదొస్తే రూపాయి పావలా టిక్కెట్టు అయిదైనా పేలుద్ది. కమిషన్ను పోను రూపాయున్నరైనా తనకి మిగులుద్ది టిక్కెట్టు మీద" అని భవిష్యత్తులో వచ్చే లాభాల గురించి లెక్కలు కడుతున్నాడు బాబూరావు.

"బీడీ వకీ, గురూ!" బాబూరావు తలెత్తి చూశాడు. ఎదురుగా గణేశు.

"ఏట్రా ఈవేళ ముష్టి?"

"లేదు, గురూ, అలవాటయిపోనాది."

"ఏది? బీడీలు కాల్చడం నీ కెప్పట్నించో అలవాటు గదరా?" బాబూరావు జోక్కేశాడు.

"నిప్పడగడం, గురూ!" శిష్యుడు వినయానికి మురిసిపోయిన బాబూరావు జేబులోంచి పాకెట్టు తీసి చార్మినార్ అందించాడు.

"ఏమాత్రం గిట్టిందిరా, గణేశూ?"

"పర్లేదు, గురూ. వరసాగ్గా రెండు పిక్చర్లు ఫెయిలయిపోయినా పర్లేదు."

గణేశు, బాబూరావు మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

"ఇంది పిక్చర్లకి గిరాకీ బాగుంది, గురూ" అన్నాడు గణేశు ది రియలిస్టు.

"ఎన్నాళ్ళంట రేటి ఊపు? నిన్న మొన్నటి వరకూ అట్టకత్తి ఫైటింగు పిక్చర్లు చూడలేదా ప్రజ తిరగబడిపోయి. దీని గిరాకీ పడిపోద్ది" అన్నాడు ఏదీ శాశ్వతం కాదనే తీరులో బాబూరావు.

**ముష్టివాడికి ముష్టివాడే శత్రువు. అదృష్టం కలిసివస్తే ఈవేళ్టి బికారివాడు రేపు మినిస్టర్ కావచ్చు. బ్లాక్‌మార్కెట్ చేసేవాడు గొప్పవాడు కావచ్చు. రోజులు కలిసిరాకపోతే, కటకటాల వెనక్కో, కాటికో సిద్ధం కావచ్చు.**

శిష్యుడికి తిక్కెత్తింది. "అవును, గురూ, నువ్వుమాత్రం ఈ హాల్నే నమ్ముకున్నవు." వాడి మాటల్లో వెటకారానికి బాబూరావుకి వాడు కాలుస్తున్న తన సిగరెట్టు తీసుకొని వాడికే చురక పెట్టేద్దా మనిపించింది. నిజమాడిన నిష్ఠూరమా?

"ఒరే, ఈ డైలాగులు మనకి వప్పవురోరే. నేను రేపొకేళ కట్టుకుంటే ఆర్నే నమ్మను. ఈ హాలును నమ్మేదేటి? అయినా ఇంది సినిమా హాలు దగ్గరకొస్తే, కాళ్లిరిచీసి, ఆ హాలు దగ్గరే ముష్టి క్యార్సొపెట్టేస్తానని ముస్తామగాడు బెదిరించబట్టే కాదురా నువ్వీ హాలు పట్టుకు దేవులాడుతున్నావు. ఆ మాటకొస్తే నువ్వేటి, నేనేటి భగవంతుడైనా కాలం, కర్మం వల్లకపోతే ఖరమే." బాబూరావు మాటల్లో వైరాగ్యం ఉంది. అది పెసిమిజమ్ కాదు, బ్రతకడమెలాగో తెలుసుకున్న అనుభవం ఉంది.

మాటల్లో గురు శిష్యులు గమ్యస్థానాన్ని చేరుకున్నారు.

ఆ వేళ ఆ హాలు దగ్గర రష్ ఎంతలా ఉందంటే హాలులో పట్టే జనానికి మూడింతలో, ముప్ఫై ఇంతలో లెక్కపెట్టలేనంత ఎక్కువగా హాలు దగ్గర జనం నిలబడి ఉన్నారు. దాని క్కారణం— శతదినోత్సవానికి ఆమడ దూరంలో కాళ్ళు చచ్చుబడిపోయి, కళ్ళు తేలేసిన ఆ పిక్చరుకి కొంచెం పుష్ ఇచ్చి వంద రోజుల అవతలకి నెట్టేద్దామని, ఆ సినిమాలోని హీరో అభిమాన సంఘం వాళ్ళు వేసిన అమోఘమైన ఐడియా. వాళ్ల కోరికపై ఆ సినిమాలో మూడు నిమిషాలపాటు భరతనాట్యం, కవాలీ, కాబరె డాన్సులు చేసిన ఓ సుందరి ఆ రోజు ప్రతి ఆట ఇంటర్వెల్లో స్టేజి మీదికి ఆ ఆఖరి డాన్సు చేసిన డ్రెస్సులో వచ్చి కనవడ్డానికి ఒప్పుకుంది. ఇంకేం, ఆ రోజు మార్నింగాటకి వెళ్లిన వాళ్ళు కూడా తిరిగి క్యూలో జొరబడుతున్నారు. నీరసంతో జారిపోతూ కూడా రెస్టు తీసుకోవడానికి కారులో వెళ్లిపోయే సుందరి ముఖారవిందమైనా కనీసం చూద్దామని తాపత్రయపడుతున్నారు ప్రజ.

బాబూరావు మార్నింగాటకీ, మాట్నీకి టిక్కెట్లమ్మి, ఇంటికెళ్ళి, మళ్లీ వచ్చేట టైముకి హాలు దగ్గరికి చేరాడన్న మాట. ఆ జనాన్ని చీల్చుకుంటూ బాబూరావు మానేజరు రూములోకి అడుగుపెట్టాడు.

"ఏట్రా సినిమా స్టంటు మాస్టర్నా తోసుకొచ్చేస్తున్నావు? ఏటి కథ?" అడిగాడు మానేజరు కుడిభుజం.

"ఏట్నేదు, బాబూ, టిక్కె..." నసిగాడు బాబూరావు. వాడికి ఎక్కడ, ఎవా ముములుకోవాలో బాగా తెలుసు.

"బాగుందిరా నీ యవ్వారం. నువ్వేటి

# తెలియని నిజాలు

## గడియారం కాని గడియారం

అవిరామంగా తన పని తాను చేసుకుపోతున్న గడియారాన్ని చూసి ముచ్చటపడినా, ఒక్కసారే మొండికెత్తి రెస్టు తీసుకుంటున్నప్పుడు వస్తుంది ఎక్కడలేని ఏడుపూ, కోపమూను. కానీ, ఇలాంటి బాధలేం పడక్కరలేదట బ్రెజిల్ దేశ ప్రజ. ఇక్కడ "మాగ్నోలియా" అనే ఒక రకమైన చెట్లు ఉన్నాయుట. వీటికి తెలుపు, గులాబి రంగుల్లో పూలుకూడా పూస్తాయుట. ఈ మొక్కలి కో వింత అలవాటు. వాతావరణం ఎలా ఉండనీ, కొన్ని నిర్ణీతమైన గంటల్లో ఈ చెట్లు మూసుకుని తెరుచుకుంటూ ఉంటాయుట. ఈ దేశంలో జనులకు మరో గడియారం అక్కర్లేదు. ఈ చెట్లనుబట్టే టైమ్ కరెక్టుగా చెప్పేస్తారట.

## ఇంగ్లీషు రాని ఇంగ్లండు రాజు

రవి అస్తమించని రాజ్యాన్ని ఏలినా, ఏలకపోయినా రవి అస్తమించని మేర తమ భాషను విస్తరింపచేసిన బ్రిటిష్ రాజ్యంలో తమ భాష రానివా రుంటారా? అందునా రాజ్యాన్ని ఏలే రారాజు! కానీ, అంతే జరిగింది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఏలిన మొదటి జార్జి చక్రవర్తికి ఒక్క ముక్కైనా ఇంగ్లీషు రాదు. ఎందుకంటారా? ఈయన 1660 లో జర్మనీ దేశంలో పుట్టి పెరిగాడు. ఈయన తల్లి సోఫియా బ్రిటిష్ రాజ్యాధినేత అయిన మొదటి జేమ్స్ కుమార్తె. జేమ్స్‌కు కొడుకులు లేని కారణంగా వంశపారంపర్య సంక్రమణానుసారంగా సోఫియాకు రాజ్యం దక్కింది. ఆపైన ఆమె కొడుకైన జార్జికి రాజ్యమైతే తేలిగ్గా సంక్రమించింది గాని, భాష అంత తేలిగ్గా సంక్రమించదుగా! నేర్చుకోవడానికి కష్టపడాలి.

## బి. సి. — ఎ. డి.

సాధారణంగా మనకి బి. సి. నాటిది, బి. సి. లో మనిషి అంటూ వ్యాఖ్యానించడం అలవాటు. బి. సి. అంటే 'బిఫోర్ క్రైస్ట్' (క్రీస్తుకు పూర్వం) అని అందరికి బాగా తెలుసు. కానీ, మరో మాట ఉంది, అదే ఎ. డి. బి. సి. అంటే 'బిఫోర్ క్రైస్ట్' కదా! ఎ. డి. అంటే 'ఆఫ్టర్ డెత్' అయి ఉంటుంది అని చాలా మంది అనేస్తారు. కానీ, అది తప్పు. ఎ. డి. అంటే 'అన్నో డొమినో' (క్రీస్తు శకము). అటు ఎ. డి., ఇటు బి. సి. రెండూ కరెక్టే. రెండూ ప్రచారంలో ఉన్నవే. వాడుకలో ఉన్నవే. కానీ, వచ్చిన చిక్కల్లా ఏమిటంటే, ఎ. డి. అన్నది లాటిన్ మాట. బి. సి. అన్నది ఇంగ్లీషు మాట. అయితే రెండు మాటలూ లాటిన్‌వైనా అయి ఉండాలి; లేదా ఇంగ్లీషులోనన్నా ఉండాలి. లాటిన్‌లో క్రీస్తుశకానికి 'అన్నో డొమినో' అయితే, క్రీస్తు పూర్వానికి 'పోస్టు డొమినో' అయి ఉండాలి. అలాగే ఇంగ్లీషులో క్రీస్తు పూర్వానికి 'బిఫోర్ క్రైస్ట్' (బి. సి.) అయితే, క్రీస్తు తరవాతకి 'ఆఫ్టర్ క్రైస్ట్' (ఎ. సి.) అయి ఉండాలి. అదీ, ఇదీ కాకుండా ఇలా ఎందుకు జరిగిందో అర్థం కావటం లేదు*

సేకరణ :

**కుమారి విమల శిఖా**

టిక్కెట్లు ఏలాం పాడేవా? నీ వంతు కూడా బాబీసుగాడే పట్టుకెళ్ళాడు.'' మొదట్లో పోలీసుల లాఠీ తన ఒంటి మీద నాట్యం చేసినప్పుడు కూడా బాబూరావు అంతగా నొచ్చుకోలేదు.

'ఏటీడి యవ్వారం? బండి గాడి తప్పిపోతున్నాది. వల్లకున్న కొద్దీ నా బుజం మీద ఆనుకొని నా నెత్తిమీదే ఎక్కిపోతన్నాడు. ఎదవ నేటి సెయ్యాల? సితక బాదేసి సీర్ల సెరువులో తోసె య్యాల.' బాబీసుని అలా మనసులో తిట్టుకుంటూ వాడికోసం చుట్టూ చూస్తున్న బాబూరావుని "టిక్కె ట్లున్నాయా?" అని అడిగిం దో టెరిలీన్ షర్టు.

"ఇప్పుడే ఊహించొచ్చే రేటే, బాబూ" అన్నాడు బాబూరావు పరధ్యాన్నంగా. కిసుక్కున నవ్వింది టెరిలీన్ షర్టు జోడీ, ఓ సాటిన్ శారీ పూబోడి.

టెరిలీన్ షర్టుకి అగ్గి ముట్టుకున్నట్లయింది. "కాదురా, ఎవ్వన్ను తీసుకుని, తెసుపోక నీతో ముచ్చట్లాడుదామని అడిగేను" అన్నాడు టెరిలీన్ షర్టు ఉసరు కోపంగా.

బాబూరావు తన పొరపాటు గ్రహించాడు. "ఉండండి, బాబూ, మా బాబీసు గాడి దగ్గరున్నాయి టిక్కెట్లు. అడి కోసమే చూస్తున్నాను" అని అంటున్న బాబూరావు భుజం మీద బాబీసుగాడి చెయ్యి పడింది. బాబూరావుకి కోపం, చికాకులతో వాటిని వ్యక్తపరచడానికి మాటలు కరువయ్యాయి.

"ఏటలా జనాన్ని చూసి బెంబేలెత్తిపోతన్నావు? నిన్నూ, నన్నూ సూడ్డానికి రాలేదాళ్ళు" అన్నాడు బాబీసు.

"అది కాదురా, నువ్వు..."

"నాను నానే. బేగెళ్ళి ఆ సెవెంటీ సిక్స్‌ను సూడు" అంటూ బాబీసు క్లాసు టిక్కెట్లు టెరిలీన్ షర్టు చేతిలో పెట్టి, రూపాయి నోట్లు జేబులో దోపుకొని, జనంలో కలిసి పోయాడు.

బాబూరావుకి వెన్నెముక మీద సూది గుచ్చుకున్నట్లయింది.

'ఏటా డంటున్నది? అడికి నేనుగురువునా? ఆడు నాకు గురువా? నాను బెంచీ టిక్కెట్లమ్మడం మానేసి ఆర్నెల్లయిందని ఆ డెరగడా? మొన్న తగువయ్యాక జరిగిన వప్పందం మరిసిపోయాడు' అని అనుకుంటూనే బాబూరావు సెవెంటీ క్యూ వైపు నడిచాడు. ముందే చెప్పానుగా— వాడికి సమయం విలువా, డబ్బు విలువా బాగా తెలుసునని.

క్యూలో చేరితే ఏదీ దొరకదని బాబూరావుకి బాగా తెలుసు. అందుకే బుకింగ్ కౌంటరుకి కొద్ది దూరంలో క్యూ కోసం కట్టిన పిట్టగోడ మీదికి ఎక్కాడు. అప్పటికే అక్కడ అమృతం తీసుకెళుతున్న దేవతల మీదికి దూకడానికి సిద్ధంగా ఉన్న రాక్షసుల్లా మిగతా బ్లాక్‌మార్కెటీర్లు ఉన్నారు. ఒక్కొక్కడూ నిలుచున్న వాళ్ళ తలల మీద గచ్చుమీద నడిచినట్లు నడవడానికి ప్రయత్నిస్తున్నారు. సముద్రంలోకి జారిపోయే వర్షపు చినుకుల్లా క్యూలోకి జారిపోతున్నారు వాళ్ళు.

ఆ తొక్కిడి, గుమాయింపు చూడ్డానికి, అనుభవించడానికి బాగా అలవాటు పడ్డ బాబూరావుకి ఎందుకో ఒళ్ళు జోగుతున్నట్లయింది. రెండు ఆటలకి ఆ జనంలో తిరిగి టిక్కెట్లమ్మి వేడెక్కి పొగలు కక్కుతున్న బాబూరావు శరీరానికి ఆ సాయంకాలపు చల్లని గాలి పెనం మీద నీటిబొట్టు చిలికినట్లయింది. వెనక్కి తూలబోయిన బాబూరావుని ఓ చెయ్యి పట్టుకుని ఆపింది. బాబూరావు తల తిప్పి చూశాడు. బాబీసుగాడు. నవ్వుతున్నాడు. బాబూరావుకి వాణ్ణి చూస్తే నెత్తిమీద మేకు దిగగొట్టేయాలనిపించింది. వీలు చూసుకొని జనంలోకి క్యూ మధ్యకి దూకుదామనుకుంటున్న బాబూరావుకి తల్లి మాటలు ఎందుకో జ్ఞాపకం వచ్చాయి.

'ఏటో దానెర్రి. నాలాంటోడికి కీనరు పనైతేటి, ఇంకోటైతేటి, ఈ పిట్టగోడ మీద బతుకులు బంగాళాల్లోకి ఎల్లవు కదా' అని అనుకున్నాడు. ఆ ఆలోచనల్లో ఉన్న బాబూరావు క్యూ మధ్యలోకి ఎవరో తోసినట్లు పడిపోయాడు. ఆ తరవాత ఆ తొక్కిడిలో, గలభాలో వాడి ప్రాణం పోవడానికి ఎంతసేపు పట్టిందో తెలియదు కాని, అవు తినేసిన చీపురుకట్టలా అయిపోయినా, వాడి శాల్తీ బయటికి రావడానికిమాత్రం పది నిమిషాలు పట్టింది. వాడి శవాన్ని ఇంటికి చేర్చడానికి వాడి బేచీగాళ్ళకి ఆ ఆట మొదలెట్టేవరకూ వీలు చిక్కకపోయినా (బిజినెస్ వస్టని చాలామంది లాగే బాబూరావు అనే వాడు వాళ్ళతో మరి)— ఆ మరునాడు మాత్రం వాళ్ళు బాబూరావు ఆత్మ శాంతికోసం బ్లాకులో టిక్కెట్లమ్మకూడదని బాబీసుగాడి మాటప్రకారం అంగీకరించారు. (బాబూరావు ఆత్మ అలా చేస్తే సంతోషిస్తుందో ఏమో?)

ఆ తరవాత కొన్నాళ్ళకి ఆ హాలులో ఇంకో పిక్చరు రిలీజయింది. అది బాబూరావు చాలాకాలం నుంచి ఎదురుచూసిన సినిమా. ఆ రోజు బ్లాకులో టిక్కెట్లు కొనుక్కున్న వాళ్ళు బాబూరావు లేని కొరత ఫీలవలేదు. అన్నట్లు వాడు ఆన్‌డ్యూటీలో చచ్చిపోయాడని వాడి తల్లి ఎవర్నీ డేమేజీ అడగలేదు. బాబూరావు పీడ శాశ్వతంగా వదిలించుకోవాలని బాబీసుగాడు వాణ్ణి ఆ తొక్కిడిలోకి తోసేశాడేమో అన్న అనుమానం ఎవరికీ రాలేదు. అంతగా అనుమానించవలసిన అప్పులు బాబూరావు కెవరూ లేరు. 'ముష్టివాడికి ముష్టివాడు శత్రువు' అన్న సామెత ఎంత నిజమయినా అంత కఠోరంగా ఉంటుందని ఎవరూ అంగీకరించరు.

బాబూరావులాంటి వాళ్ళు ప్రతి ఊళ్ళో సినిమా హాళ్ళ దగ్గర కొన్నాళ్ళు కనపడి తరవాత హఠాత్తుగా కనపడ్డం మానేస్తే వాళ్ళు "క్యూ"ల్లోనే చచ్చారనీ, చస్తారనీ అనుకోలేంగాని, వాళ్ళ గురించి అంతకన్న ఎక్కువగా ఊహిస్తే అది ఊహే అవుతుందేమో?

బాబూరావు మరణానికి కారణం వాడి వృత్తా? జనం సినిమా పిచ్చా? బ్లాక్ మార్కెట్టుని (కనీసం సినిమాటిక్కెట్ల విషయంలో) ప్రభుత్వం నిరోధించడంలో అశ్రద్ధా? అశక్తతా? ఈ ప్రశ్నకి సమాధానాలు వెతకడం ప్రస్తుతం వస్తున్న 'సెక్స్ బాంబ్ షెల్స్'అని పిలవబడే సినిమాలకి కారణాలు వెతకడం లాంటిదే. నిర్మాతలు, ప్రజలు, ప్రభుత్వం ఒకళ్ళ వైపు ఒకళ్ళు చూపుడు వేలు చూపెడుతున్నారు. అలాంటప్పుడు మిగతా మూడు వేళ్ళు వాళ్ళవైపే ఉంటున్నాయి కదా! ★



దేని అందం దానిది

ఫోటో—ప్రేమ్‌చంద్ర గోస్వామి (జైపూర్)